www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# బసాపురం ఎస్ ఎస్ ట్యాంక్ ను పరిశీలించిన గుడిసి కృష్ణమ్మ




**ఆదోని,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం తాగునీటి సమస్య తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో ఎస్ ఎస్ ట్యాంక్ నీళ్ల తగ్గిపోతున్న క్రమంలో ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ స్పందించి బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ ను పరిశీలించారు. తుంగభద్ర దిగువకాలువ నుంచి మూడు రోజుల్లో ఆదోని కి నీరు చేరుతున్న నేపథ్యంలో ఆదోని పట్టణంలో బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ను మరియు కాలువను పరిశీలించిన జిల్లా అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ రాబోయే ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రజలకు త్రాగునీరు సమస్య ఇబ్బందులు కలగకుండా తగినంత తాగునీటి సరఫరా కొనసాగించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ట్యాంక్ పరిస్థితిని సమీక్షించి, అవసరమైన మరమ్మత్తులు మరియు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సీ చైర్మన్ బసాపురం రామస్వామి, ఎక్స్ ఎంపీపీ మురళి, వడ్డేమాన్ గోపాల్, కల్లుబావి మల్లి, బైచిగేరి ఓంకార్, సాదిక్ వలి, రాఘవరెడ్డి, రాజశేఖర్,దేవేంద్ర, చిన్న చిట్టి, భరత్, బాబురావు, వీరేష్, కుప్పగళ్ళు హనుమంతు, మరియు గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# "ఉచిత కుట్టు మిషన్ల పథకం"తో మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం





**- పేదింటి మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టు మిషన్ శిక్షణా పరీక్ష కార్యక్రమం విజయవంతం**

**- మరి కొన్ని రోజుల్లో శిక్షణ పూర్తయినా మహిళలకు ' ఉచిత కుట్టు మిషన్లు ' పంపిణి**

**- టైలరింగ్ డిస్టిక్ ఇన్చార్జ్ ప్రభావతి దేవి, డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ వెల్లడి**

**పెద్దకడుబూరు,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, 26 జిల్లాల్లోని బీసీ/ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్ష మంది పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఉచిత కుట్టు యంత్రాల (కుట్టు మెషిన్) పథకాన్ని అమలు చేస్తోంది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల భాగస్వామ్యంతో, అర్హులైన (18-50సంవత్సరాలు) నిరుపేద మహిళలకు ఉచిత శిక్షణా మరియు కుట్టు మిషన్ యంత్రాలను అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి గొప్ప కార్యక్రమంను చేపట్టడం జరిగిందని టైలరింగ్ డిస్టిక్ ఇన్చార్జ్ ప్రభావతి దేవి, డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ వెల్లడించారు. మండల పరిధిలోని నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు పూర్తి కావడంతో నేడు శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలోని స్థానిక బీసీ కల్యాణ మండపంలో టైలరింగ్ డిస్టిక్ ఇన్చార్జ్ ప్రభావతి దేవి, డిస్టిక్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం, వారి స్వయం ఉపాధిని మెరుగుపరుచుకునేందుకు ఈ " ఉచిత కుట్టు మిషన్ పథకం " ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 2025 సంవత్సరం మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మూడు నెలలుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఈ పథకంలో వితంతువులు, దివ్యంగులు, నిరుపేద మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణా ఏర్పాటు చేసిన మూడు నెలల కాలంలో మహిళలకు 75 శాతం హాజరును ప్రమానికంగా తీసుకొని నేడు వారికీ మాత్రమే పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం దరఖాస్తు చేసుకున్న మహిళలు 120 మంది ఉండగా, అందులో 100మంది మహిళలలు అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో ఉత్తిర్ణత సాధించిన మహిళలకు మాత్రమే ఉచిత కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని, మరి కొన్ని రోజుల్లో శిక్షణా, పరీక్షలు పూర్తయినా మహిళలకు రాష్ట్రమంతటా ఒకేసారి ఉచిత కుట్టు మిషన్లను మహిళలకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. 'ఉచిత కుట్టు మిషన్' పరీక్షా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ లలిత, లక్ష్మి, వెంకటేష్ మరియు మహిళలు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : ఎస్ఎఫ్ఐ



**ఆదోని,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం నందు నిబంధనకు విరుద్ధంగా చదువులు కొనసాగించిన శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పై కప్పు పెచ్చులుడి గాయాల పాలై ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ శశిధర్ మాట్లాడుతూ. ఆదోని పట్టణంలో హనుమాన్ నగర్ లో ఉన్న శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న చరణ్, అరవింద్ అనే విద్యార్థులకు మెరుగైన వైద్యం చికిత్స అందించాలని. పాఠశాల యాజమాన్యానికి డిమాండ్ చేయడమైనది. ప్రధానంగా గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు ఉంది కానీ శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం మాత్రం పాఠశాలకు సెలవు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా పాఠశాలను నడిపారని తెలిపారు. పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు నిద్ర మేలుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్ని తెలిపారు.

# పోలీసు స్టేషన్ ల పరిధిలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్








**నంద్యాల,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య , సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేష్ కుమార్ నంద్యాల తాలూకా,బండిఆత్మకూరు,రేవనూరు,సంజామల,గడివేముల,బేతంచర్ల,అవుకు మొదలగు పోలీసు స్టేషన్ ల పరీదులలో దొంగతనాలకు పాల్పడుతూన్న నేరస్తుల గురుంచి నిఘా ఉంచారు. పోలీసులను మోసం చేస్తూ తిరుగుతున్న దొంగ ఎట్టకేలకు చిక్కాడు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి, నందమూరి నగర్ జంక్షన్ వద్ద మాటు వేసి వరుస దొంగతనాలకు పాల్పడుతూ షేక్ బాబావలిని చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుడి వద్ద నుండి సుమారు రూ.15 లక్షల విలువైన 98 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి, అలాగే నగదు స్వాధీనం చేసుకున్నారు. పగటి పూట మోటార్ సైకిల్పై తిరుగుతూ జల్సాల కోసం దొంగతనాలు చేయడం ఇతని అలవాటుగా పోలీసులు తెలిపారు. గత ఏడాది కాలంగా పోలీసుల కంటపడకుండా తిరుగుతున్నాడని వెల్లడించారు.ఈ ఆపరేషన్ను విజయవంతంగా పూర్తి చేసిన తాలూకా మరియు సీసీఎస్ పోలీసు బృందాలను ఎస్పీ, ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎం సహాయనిది చెక్కులు ఉమపతి నాయుడు చేతుల మీదుగా పంపిణీ


**ఆదోని,ఏప్రిల్04.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర నాయకుడు ఉమాపతి నాయుడు పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనద. ఈ సమావేశంలో ఆదోని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు 45 మంది బాధ్యతలకు 18,14,655 రూ"విలువైన చెక్కులను టిడిపి సీనియర్ నాయకులు ఉమా పతి నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు మరియు ఇతర సంక్షేమ కారణాలు నిమిత్తం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని దానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సహకారంతో 564 మంది బాధితులకు గాను 2,0378,413 కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడమైనది. ఇంకా 289 మంది బాధ్యతలకు సీఎం సహాయనిధి చెక్కులు రావలసినవి ఉన్నవి అని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ రామకృష్ణ , మండల అధ్యక్షులు శివప్ప, కర్నూల్ పార్లమెంట్ టిడిపి వైస్ ప్రెసిడెంట్ రంగన్న, 1.వ వార్డ్ మాజీకౌన్సిలర్ వెంకటేష, ఎక్సకౌన్సిలర్ అంజి, జయరాం,గిడ్డయ్య, శ్రీరాములు, లక్ష్మన్న, వీరేష్, వలమన్న, ఎల్ఐసి షరీఫ్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నరు.

# మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడు కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి**



**బద్వేల్,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు తగు రక్షణ కల్పించడంతోపాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు కలెక్టర్ కార్యాలయ జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడుకు యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులలో 50 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. మహిళా ఉపాధ్యాయులకు వారు పనిచేసే పాఠశాలల్లో అనేకచోట్ల కనీస సౌకర్యాలు కూడా లేవని, కొన్నిచోట్ల లైంగిక వేధింపులు, భద్రతా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో మహిళా ఉపాధ్యాయులపై అఘాయిత్యాలు చోటు చేసుకున్న సంఘటన సైతం ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల లైంగిక వేధింపులకు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సెలవులు వినియోగించుకోవడంలో కూడా మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, ఒకపక్క కుటుంబ బాధ్యతలు, మరో ప్రక్క విధి నిర్వహణ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ శ్రమించి పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి, రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక టాయిలెట్స్, వాష్ రూమ్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఎమ్మార్సీల నుండి పుస్తకాలు, ప్రశ్నా పత్రాలు తీసుకురావడం, రైస్ ఇండెంట్ ఇవ్వడం లాంటి పనుల నుండి మినహాయింపు కల్పించాలన్నారు. మహిళా టీచర్ల భద్రత నిమిత్తం ఒక ప్రొటెక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలలో స్ట్రెస్ మేనేజ్మెంట్ కౌన్సిలర్ ను ఏర్పాటు చేయాలని, పిల్లల అనారోగ్యం, చదువుల నిమిత్తం మాత్రమే కాకుండా పెళ్లి అయిన బిడ్డలకు తీవ్ర అనారోగ్యం, శస్త్ర చికిత్స మరియు డెలివరీ సమయాలలో కూడా వినియోగించుకునే విధంగా చైల్డ్ కేర్ లీవ్ లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు, అత్తమామల సంరక్షణకు సంవత్సరానికి 10 రోజులు పేరెంట్ కేర్ లీవ్ మంజూరు చేయాలని, జిల్లాస్థాయిలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. యుటిఎఫ్ వినతి పై జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జె.సుబ్బారెడ్డి, డి.సుబ్బారావు, వీరనారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి మహిళ నాయకురాళ్ళు మేరీ ప్రసన్న, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు

**- మంత్రి ఫరూక్ కేక్ కట్ చేసి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు**

**- అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకం: మంత్రి ఫరూక్**



**నంద్యాల,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** మరావతి రాజధాని చట్ట బద్ధత పై హర్షం వ్యక్తం చేసిన ఐఎంఏ వైద్యులు,ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా శుక్రవారం నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.మంత్రి ఫరూక్ వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు.ఐఎంఏ వైద్యులు మంత్రి ఫరూక్ ను సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ఐఎంఏ వైద్యులు అమరావతి రాజధాని విషయంలో మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, బిజెపి నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక రోజుగా కలకాలం నిలిచిపోతుందని, ఆ దిశలో కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు,పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, పార్లమెంటులో మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలన్నిటికీ వైద్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత, డాక్టర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## అమరావతి రాజధాని చట్టబద్ధ కల్పనపై హర్షం వ్యక్తం చేస్తూ రైల్వే

# కోడూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న








- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

- రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి

**కోడూరు,ఏప్రిల్03.అక్షర టైమ్స్:-** అమరావతి రాజధాని కోసం కృషి చేసిన చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని అభినందిస్తూ కేక్ కటింగ్ ద్వారా తమ ఆనందాన్ని వ్యక్తం చేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించిన ప్రభుత్వం విప్ అరవ శ్రీధర్ రాష్ట్ర టీడీపీ యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి మరియు అభిమానులు అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ రైల్వే కోడూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన ర్యాలీ కృతజ్ఞత కార్యక్రమం ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం పాలాభిషేకం చేసి అమరావతి రాజధాని చట్టబద్ధతపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ అమరావతి రాజధాని చట్టబద్ధత సాధించడం అనేది ఎన్నో సంవత్సరాల పోరాటానికి ఫలితం. రైతులు, ప్రజల త్యాగాలతో సాధించిన ఈ విజయాన్ని మనమంతా ఘనంగా జరుపుకోవాలి. చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేసి ఈ లక్ష్యాన్ని సాధించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకున్నాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో అడ్డంకులు ఎదురైనా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరావతిని రాజధానిగా నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం నేటి విజయంగా నిలిచిందన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రతి ఆంధ్రుడు గర్వంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర జయప్రకాశ్,ఎన్డిఎ కూటమి నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరావతి రాజధానికి మద్దతుగా తమ ఐక్యతను చాటారు.

## దేశంలో గ్యాస్ బుకింగ్ నిబంధనలు మారాయని మీకు తెలుసా? ఇలా చేస్తే సిలిండర్ అందదు!




గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా.. పశ్చిమ ఆసియా, ఇరాన్‌లో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారతదేశంలోని వంటగదులపై పడవచ్చు. అయితే, దేశంలో వంటగ్యాస్ (ఎల్పిజి) కొరత లేకుండా, సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ కొత్త వ్యవస్థ కింద ఏ కుటుంబానికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా, గ్యాస్‌ను అనవసరంగా నిల్వ చేయడాన్ని నివారించేందుకు సిలిండర్ బుకింగ్ నిబంధనలను సమూలంగా మార్చారు. పశ్చిమ ఆసియా, ఇరాన్‌లో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారతదేశంలోని వంటగదులపై పడవచ్చు. అయితే, దేశంలో వంటగ్యాస్ (ఎల్పిజి) కొరత లేకుండా, సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ కొత్త వ్యవస్థ కింద ఏ కుటుంబానికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా, గ్యాస్‌ను అనవసరంగా నిల్వ చేయడాన్ని నివారించేందుకు సిలిండర్ బుకింగ్ నిబంధనలను సమూలంగా మార్చారు.

1 / 6

బుకింగ్ వ్యవధిలో కూడా ఒక ముఖ్యమైన మార్పు జరిగింది. దీని గురించి ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాలి. ఇంతకుముందు, రెండు సిలిండర్లను బుక్ చేసుకోవడానికి మధ్య 21 రోజుల వ్యవధి ఉండేది. దానిని ఇప్పుడు 25 రోజులకు పెంచారు. అంటే మీరు ఒకసారి ఒక సిలిండర్‌ను బుక్ చేసుకున్న తర్వాత రెండవ బుకింగ్ కోసం కనీసం 25 రోజులు వేచి ఉండాలి. గ్యాస్‌ను నిల్వ చేయడాన్ని నివారించడం, అవసరమైన కుటుంబాలకు సరఫరా సమానంగా అందేలా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

బుకింగ్ వ్యవధిలో కూడా ఒక ముఖ్యమైన మార్పు జరిగింది. దీని గురించి ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాలి. ఇంతకుముందు, రెండు సిలిండర్లను బుక్ చేసుకోవడానికి మధ్య 21 రోజుల వ్యవధి ఉండేది. దానిని ఇప్పుడు 25 రోజులకు పెంచారు. అంటే మీరు ఒకసారి ఒక సిలిండర్‌ను బుక్ చేసుకున్న తర్వాత రెండవ బుకింగ్ కోసం కనీసం 25 రోజులు వేచి ఉండాలి. గ్యాస్‌ను నిల్వ చేయడాన్ని నివారించడం, అవసరమైన కుటుంబాలకు సరఫరా సమానంగా అందేలా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

2 / 6

ఏ పరిస్థితులలోనైనా మీ వార్షిక కోటా అయిపోయి, అదనపు గ్యాస్ అవసరమైతే దాని కోసం 'హలో బీపీసీఎల్' మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. వినియోగదారులు సిలిండర్ అవసరానికి గల కచ్చితమైన కారణాన్ని ఉదాహరణకు ఇంట్లో పెళ్లి లేదా ఏదైనా పెద్ద సామాజిక కార్యక్రమం వంటివాటిని, యాప్‌లో తెలియజేయాల్సి ఉంటుంది. మీరు తెలియజేసిన కారణాలను ఏజెన్సీ ధృవీకరించిన తర్వాతే అదనపు సిలిండర్‌ను మంజూరు చేస్తుంది.

ఏ పరిస్థితులలోనైనా మీ వార్షిక కోటా అయిపోయి, అదనపు గ్యాస్ అవసరమైతే దాని కోసం 'హలో బీపీసీఎల్' మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. వినియోగదారులు సిలిండర్ అవసరానికి గల కచ్చితమైన కారణాన్ని ఉదాహరణకు ఇంట్లో పెళ్లి లేదా ఏదైనా పెద్ద సామాజిక కార్యక్రమం వంటివాటిని, యాప్‌లో తెలియజేయాల్సి ఉంటుంది. మీరు తెలియజేసిన కారణాలను ఏజెన్సీ ధృవీకరించిన తర్వాతే అదనపు సిలిండర్‌ను మంజూరు చేస్తుంది.

3 / 6

భద్రత, కచ్చితమైన డెలివరీ కోసం, ఌూ వ్యవస్థను కూడా తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ మీ ఇంటికి సిలిండర్‌ను తీసుకువచ్చినప్పుడు, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక ణూజ కోడ్ (ఌూ) అందుతుంది. ఈ కోడ్‌ను డెలివరీ చేసే వ్యక్తికి ఇచ్చిన తర్వాత మాత్రమే సిస్టమ్‌లో మీ డెలివరీ నిర్ధారణ అవుతుంది. దీనివల్ల సిలిండర్ దొంగతనం లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అవకతవకలు శాశ్వతంగా అరికట్టవచ్చు. వినియోగదారులు మోసపోకుండా ఉంటారు.

భద్రత, కచ్చితమైన డెలివరీ కోసం, ఌూ వ్యవస్థను కూడా తప్పనిసరి చేశారు. డెలివరీ బాయ్ మీ ఇంటికి సిలిండర్‌ను తీసుకువచ్చినప్పుడు, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక ణూజ కోడ్ (ఌూ) అందుతుంది. ఈ కోడ్‌ను డెలివరీ చేసే వ్యక్తికి ఇచ్చిన తర్వాత మాత్రమే సిస్టమ్‌లో మీ డెలివరీ నిర్ధారణ అవుతుంది. దీనివల్ల సిలిండర్ దొంగతనం లేదా బ్లాక్ మార్కెటింగ్ వంటి అవకతవకలు శాశ్వతంగా అరికట్టవచ్చు. వినియోగదారులు మోసపోకుండా ఉంటారు.

4 / 6

ఇప్పటి నుండి గ్యాస్ బుకింగ్‌లు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి మాత్రమే చేయండి. ఇతర నంబర్ల నుండి చేసిన బుకింగ్‌లు అంగీకరించరు. అంతేకాకుండా, వినియోగదారులందరూ ఇ-కెవైసి (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయకపోయినా లేదా ఇ-కెవైసి పెండింగ్‌లో ఉన్నా, మీ సబ్సిడీ నిలిపివేయవచ్చు లేదా భవిష్యత్తులో బుకింగ్ చేసుకోవడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. అందువల్ల వీలైనంత త్వరగా మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవడం మంచిది.

ఇప్పటి నుండి గ్యాస్ బుకింగ్‌లు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి మాత్రమే చేయండి. ఇతర నంబర్ల నుండి చేసిన బుకింగ్‌లు అంగీకరించరు. అంతేకాకుండా, వినియోగదారులందరూ ఇ-కెవైసి (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయకపోయినా లేదా ఇ-కెవైసి పెండింగ్‌లో ఉన్నా, మీ సబ్సిడీ నిలిపివేయవచ్చు లేదా భవిష్యత్తులో బుకింగ్ చేసుకోవడంలో మీరు ఇబ్బంది పడవచ్చు. అందువల్ల వీలైనంత త్వరగా మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవడం మంచిది.

5 / 6

అందువల్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు వినియోగదారులు ఆందోళన చెందకుండా ఈ నిబంధనలను పాటించాలి. మీకు ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే, మీరు అధికారిక యాప్ లేదా గ్యాస్ ఏజెన్సీ హెల్ప్‌లైన్ నుండి తక్షణ సహాయం పొందవచ్చు. అందువల్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన నిబంధనలు మధ్యతరగతి కుటుంబాలకు చాలా ముఖ్యమైనవి. దేశంలో ఇంధన భద్రతను కాపాడటం, పుకార్ల కారణంగా జరిగే నిల్వలను అరికట్టడమే ప్రభుత్వం తీసుకున్న ఈ కఠిన చర్య లక్ష్యం. పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు వినియోగదారులు ఆందోళన చెందకుండా ఈ నిబంధనలను పాటించాలి. మీకు ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే, మీరు అధికారిక యాప్ లేదా గ్యాస్ ఏజెన్సీ హెల్ప్‌లైన్ నుండి తక్షణ సహాయం పొందవచ్చు.

# విమానయానానికి వార్ సెగ

# ఈ సమ్మర్‌లో 10% తగ్గనున్న సర్వీసులు




భారతీయ విమానయాన రంగంపై పశ్చిమాసియా సంక్షోభం ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో ఇప్పటికే గల్ఫ్ దేశాలకు దేశీయ విమానయాన సంస్థలు 72 శాతం సర్వీసులను తగ్గించేశాయి. దాదాపు నెల రోజుల క్రితం ఫిబ్రవరి 28న వార్ మొదలవగా.. అప్పట్నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు విమానాలు నడుపుతున్న భారతీయ సంస్థలు ప్రతి నాల్గింటిలో సుమారు మూడింటిని రద్దు చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి సమ్మర్ లోనూ విమానాల సంఖ్యను తగ్గించేయనున్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు దేశీయంగా వారానికి 23,049 విమానాలే నడువనున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో నడిచినవి 25,610గా ఉన్నాయి. దీంతో ఈ ఏడాది 10 శాతం (2,561 విమానాలు) రద్దీ తగ్గనున్నది. ఈ మేరకు డీజీసీఏకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

### ఎందుకీ పరిస్థితి?

ఈ ఏడాది మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితి అధికంగా ఉన్నదని విమానయాన సంస్థల వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల నడుమ ఈసారి దుబాయ్ తదితర గల్ఫ్ ప్రాంతాలకు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. అలాగే అమెరికా-ఇజ్రాయెల్ దేశాలకు మద్దతుగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్నది. దీంతో అక్కడ ముడి చమురు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తుండగా.. విమానాల నిర్వహణ వ్యయం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఫలితంగా టిక్కెట్ రేట్లను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ కూడా చాలామంది సమ్మర్ టూర్లను ప్రభావితం చేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ ఉద్యోగులు చెప్తున్నారు. ఇందుకు తగ్గట్టే విమాన సర్వీసుల సంఖ్యనూ తగ్గించేందుకు విమానయాన కంపెనీలు నిర్ణయించాయి. వచ్చే నెల ఏప్రిల్ నుంచి రోజూ దాదాపు 2వేల విమానాలను నడుపాలని ఇండిగో భావించింది. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దృష్ట్యా పునరాలోచనలో పడింది. పెరుగుతున్న ఇంధన ధరలు, పడిపోతున్న రూపాయి మారకం విలువ కూడా విమానయాన రంగంపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

### ఎయిర్‌లైన్స్‌కు ట్రిపుల్ షాక్

పశ్చిమాసియా సంక్షోభంతో ఎయిర్‌లైన్స్‌కు మూడు రకాలుగా నష్టం వాటిల్లుతున్నది. ఒకటి పెరుగుతున్న ఇంధన ధరలైతే, మరొకటి యుద్ధం కారణంగా ఆయా దేశాలు తమ గగనతలాలను మూసివేయడం, ఇంకొకటి రూపాయి నష్టాలు. పెరిగిన ఇంధన ధరలతో ప్రయాణికులు చార్జీల భారం మోపాల్సి వస్తుండటంతో వ్యాపారం దెబ్బతింటున్నది. అలాగే వివిధ దేశాల్లో గగనతల ఆంక్షలతో ఆయా మార్గాల్లో గమ్యస్థానాలను చేరాలంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తున్నది. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలకు పతనమవుతుండటం కూడా ఎయిర్‌లైన్స్‌కు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నది. ఎయిర్‌క్రాఫ్ట్ లీజులు, నిర్వహణ వ్యయం, విడిభాగాల కొనుగోలు, విదేశీ సిబ్బంది వేతనాల చెల్లింపులు వంటి డాలర్ ఆధారిత ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని ఎయిర్‌లైన్స్ లబోదిబోమంటున్నాయిప్పుడు.

### ఏప్రిల్ 1 నుంచి మొదలు..

పెరుగుతున్న చమురు ధరల ప్రభావం.. ఏప్రిల్ 1 నుంచి విమానయాన ఇంధన (ఏటీఎఫ్) ధరల సవరణల్లో కనిపించవచ్చని భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అంటున్నారు. ఆర్థికపరంగా ఈ సంక్షోభం పూర్తి ప్రభావం ముందు ఉంటుందని ఉద్యోగులనుద్దేశిస్తూ ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ చేసిన వ్యాఖ్యలు.. కొలువుల్లో కోతల సందేహాలను రేకెత్తిస్తున్నాయి. మొత్తానికి గల్ఫ్ యుద్ధం దెబ్బకు మరిన్ని విమానాలు రద్దయ్యే వీలు లేకపోలేదన్న అభిప్రాయాలే ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతుండటం గమనార్హం. గత నెల ఫిబ్రవరి 28 నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన ప్రతి నాలుగు విమానాల్లో మూడింటిని రద్దు చేసిన భారతీయ విమానయాన సంస్థలు. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్ కంపెనీలు దాదాపు 2,400 విమాన సర్వీసులను రద్దు చేసినట్టు అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. నెల రోజుల్లో షెడ్యూల్ ప్రకారం భారత్ నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు 3,300 వి మానాలు నడువాల్సి ఉన్నది. అంటే 72 శాతం క్యాన్సిల్ అయ్యాయన్నమాట. భారత్ నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణికుల్లో దాదాపు సగం మంది గల్ఫ్ దేశాలకే. గత ఏడాది ఒక్క యూఏఈకే 1.21 కోట్ల మంది భారత్ నుంచి వెళ్లారు. సౌదీ అరేబియాకు కూడా నిరుడు సుమారు 30 లక్షల మంది భారతీయులు వెళ్లారు. ఒమన్, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లకూ రద్దీ ఎక్కువే. దీంతో దేశీయ విమానయాన సంస్థల అదాయానికి ఈ యుద్ధం గండి కొట్టినట్టే అవుతున్నది.

దేశీయ విమానయాన రంగ దిగ్గజం ఇండిగో అంతర్జాతీయ ప్రయాణికుల వాటాలో 35-45 శాతం పశ్చిమాసియా దేశాలదే. ఎయిర్ ఇండియాలో ఇది 30-35 శాతంగా ఉన్నది.

మధ్య, చిన్నశ్రేణి విమానయాన సంస్థల విషయానికొస్తే.. స్పైస్‌జెట్ ఆదాయంలో దాదాపు 40 శాతం, ఆకాశ ఎయిర్‌కు సుమారు 80 శాతం విదేశీ ఆదాయం గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది.

ఈ సమ్మర్ షెడ్యూల్‌లో విమానాలు నడుపుతున్న సంస్థలివే

ఎయిర్ ఇండియా

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఇండిగో

ఆకాశ ఎయిర్

స్పైస్‌జెట్

అలయెన్స్ ఎయిర్

ఫ్లై91 శ్రీ స్టార్ ఎయిర్

ఇండియావన్ ఎయిర్

# బ్యాంకుల్లో గడబిడ




దేశీయ ప్రైవేట్ బ్యాంకుల్లో ఏం జరుగుతున్నది?

పెద్దల రాజీనామాలు, లెక్కల్లో తేడాలు

డిపాజిటర్లు, మదుపర్లలో సడలుతున్న నమ్మకం

ఎన్‌పీఏలను మించి బోర్డ్ రూమ్ వార్‌తో సమస్యలు

దేశీయ బ్యాంకింగ్ రంగంలో ప్రైవేట్ రంగ బ్యాంకులూ కీలకం. అయితే ఇటీవలికాలంలో ఆయా బ్యాంకుల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు.. డిపాజిటర్లు, మదుపర్లలో నమ్మకాన్ని సడలిస్తున్నాయి. మొండి బకాయిలను మించి బోర్డ్ రూమ్ వార్‌తో బ్యాంకర్లు సమస్యల్ని ఎదుర్కొంటున్నారు మరి. ఉన్నతస్థాయి అధికారుల రాజీనామాలు, లెక్కల్లో తేడాలను చూస్తే.. అసలు ఈ బ్యాంకుల్లో ఏం జరుగుతున్నది? అన్న సందేహాలు రాకమానవు. గత 3 నెలల్లో నిఫ్టీ బ్యాంక్ సూచీ ఓవరాల్‌గా దాదాపు 9.88 శాతం క్షీణించింది. ముఖ్యంగా దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ వాల్యూనే సుమారు 21 శాతం పడిపోవడం గమనార్హం. గడిచిన వారం రోజుల్లోనే ఇంచుమించు 7 శాతం నష్టాలు వాటిల్లాయి. బ్యాంకింగ్ రంగంలో బలహీనపడిన ఇన్వెస్టర్ సెంటిమెంట్‌కు ఇది నిదర్శనంగా నిలుస్తున్నది. సాధారణంగా బ్యాంకులకు అతిపెద్ద సమస్య మొండి బకాయిల (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) వంటి బ్యాలెన్స్ షీట్ రిస్కులే. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోల్చితే ప్రైవేట్ బ్యాంకులకు ఈ తలనొప్పి తక్కువే. కానీ అంతకుమించి ఇబ్బందుల్నే ఈ బ్యాంకులు ఎదుర్కొంటున్నాయనిపిస్తున్నది. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్, స్వతంత్ర డైరెక్టర్ అటాను చక్రవర్తి అనూహ్య రాజీనామా.. స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్ విలువను ఒక్కసారిగా కుప్పకూల్చింది. తన వ్యక్తిగత విలువలు, నైతికతకు విరుద్ధంగా బ్యాంక్ కార్యకలాపాలు సాగుతున్నాయంటూ తప్పుకోవడం.. బ్యాంక్‌లో పాలనాపరమైన సంక్షోభం అనుమానాలను రేకెత్తించింది. ఆ తర్వాత బ్యాంక్‌లోని మిగతా పెద్దలు వివరణ ఇచ్చినా.. మార్కెట్‌లో జరుగాల్సిన నష్టం మాత్రం జరిగిపోయింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దీనిపై స్పందిస్తూ ఆందోళన అక్కర్లేదన్నా.. మదుపర్లలో భయాలు వీడలేదు. ప్రైవేట్ బ్యాంకుల్లో గడబిడలు అలా ఉంటున్నాయి మరి.

### ఇదీ సంగతి..

ప్రైవేట్ రంగానికి చెందిన బడా బ్యాంకుల్లో చాలావాటిలో గత కొన్నేండ్ల నుంచి ఉన్నతస్థాయి పదవుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు వ్యాపార లేదా మేనేజ్‌మెంట్‌పరంగా వ్యూహాత్మక, నిర్మాణాత్మక కారణాలున్నాయి. అలాగే రిటైర్మెంట్లు, ఇతర సంస్థల్లో మెరుగైన ఉద్యోగావకాశాలని కూడా చెప్పుకోవచ్చు. అయితే కొన్నిచోట్ల పాలనాపరమైన అంశాలూ ఈ మార్పులకు దారితీశాయి. నిజానికి ఆర్బీఐ గత ఏడాది డిసెంబర్‌లో విడుదల చేసిన ఆర్థిక సుస్థిరత నివేదిక-2025లో భారతీయ బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి లేదా మొత్తం రుణాల్లో మొండి బకాయిల వాటా నిరుడు సెప్టెంబర్ ఆఖరునాటికి 2.1 శాతంగా ఉన్నట్టు తేలింది. మార్చి చివర్లో ఇది 2.2 శాతంగా ఉన్నది. ఇంకా చెప్పాలంటే.. ఎన్‌పీఏలు ప్రైవేట్ బ్యాంకుల్లో 1.7 శాతంగా, సర్కార్ బ్యాంకుల్లో 2.5 శాతంగా ఉన్నాయి. అయితే ఇప్పుడు ప్రైవేట్ బ్యాంకుల ప్రతిష్ఠను ఎన్‌పీఏల కంటే ఇతర అంశాలు ఎక్కువగా మసకబారుస్తున్నాయి. అటాను చక్రవర్తి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు గుడ్‌బై చెప్పిన దగ్గర్నుంచి మార్కెట్‌లో ఆ బ్యాంక్ షేర్ల విలువ దాదాపు రూ.87,000 కోట్లు కరిగిపోయాయి.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో..

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో ఈమధ్య ఓ మోసం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇది బ్యాంకింగ్ వ్యవస్థలోని కార్యకలాపాల్లో నెలకొన్న లోపాలను ఎత్తిచూపింది. ఈ రూ.590 కోట్ల మోసం కేసులో హర్యానా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటిదాకా 11 మందిని అరెస్టు చేశారు. ఇందులో ఆరుగురు బ్యాంక్ ఉద్యోగులు, ఓ ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఖాతాల నుంచి నిందితులకు సంబంధించిన ఖాతాలకు నకిలీ సంస్థలను సృష్టించి నిధులు మళ్లించారు. ఇటీవల కొటక్ మహీంద్రా బ్యాంక్‌లోనూ ఇదే తరహా కేసు నమోదైంది. బ్యాంక్ శాఖలో పంచ్‌కుల మున్సిపల్ కార్పొరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి రూ.160 కోట్లు తేడా రావడంతో పోలీస్ కేసు నమోదైంది. ఈ కేసులో ఓ వ్యక్తిని హర్యానా అవినీతి నిరోధక శాఖ తాజాగా అరెస్టు కూడా చేసింది. అలాగే ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో పాలన, ఖాతాల్లో అవకతవకలు దుమారమే లేపాయి. ఉన్నతస్థాయిల్లో రాజీనామాలు, తొలగింపులకు కారణమయ్యాయి.

### విశ్వసనీయత ఏది?

ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా అక్కడి బ్యాంకింగ్ రంగమే బలం. అలాంటి బ్యాంకుల్లో మోసాలు, పాలనాపరమైన లోపాలు, ఆర్థిక అవకతవకలు.. ఇప్పుడు డిపాజిటర్లు, మదుపర్లను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆ మధ్య ఐసీఐసీఐ బ్యాంక్‌లో చందా కొచ్చర్ వ్యవహారం.. ఆ బ్యాంక్‌ను ఏ స్థాయిలో ప్రభావితం చేసిందో విదితమే. కార్పొరేట్లతో కుమ్మక్కై అడ్డగోలుగా అప్పులిచ్చి బ్యాంకులు రిస్కులో పడ్డదీ తెలిసిందే. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో విశ్వసనీయతను పెంచాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులైనా, ప్రైవేట్ రంగ బ్యాంకులైనా.. అమాయక డిపాజిటర్లకు, ఇన్వెస్టర్లకు నమ్మకంగా ఉంటేనే వాటికి మనుగడని గుర్తుచేస్తున్నారు. లేకపోతే యావత్తు దేశమే సంక్షోభంలోకి జారుకుంటుందని హెచ్చరిస్తున్నారు.

### యెస్ బ్యాంక్ సంక్షోభం

యెస్ బ్యాంక్ సంక్షోభం.. యావత్తు దేశీయ బ్యాంకింగ్ రంగంపై ఏ మేరకు ఒత్తిడి కలిగించిందో చెప్పనక్కర్లేదు. బ్యాంక్‌లోని పాలనాపరమైన సమస్యలు.. మదుపరుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఫలితంగా ఆ బ్యాంక్ మార్కెట్ విలువ కుదేలైంది. చివరకు నిఫ్టీ ప్రధాన సూచీలకూ దూరమైంది. 2018 సెప్టెంబర్‌లో ఆర్బీఐ ఆ బ్యాంక్ సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌ను బోర్డు నుంచి వైదొలుగాలని ఆదేశించింది. ఆ తర్వాత రవ్నీత్ గిల్ చేతికి బ్యాంక్ పగ్గాలు వచ్చినా ఫలితం లేకుండాపోయింది. దీంతో 2020 మార్చిలో బ్యాంక్ కార్యకలాపాలపై ఆర్బీఐ ఆంక్షలు విధించాల్సి వచ్చింది. ఎస్బీఐతోపాటు ఐసీఐసీఐ, యాక్సిస్, కొటక్ మహీంద్రా తదితర బ్యాంకుల సాయంతోగానీ సమస్య గట్టెక్కలేదు. బ్యాంక్‌లో పాలనాపరమైన వ్యవహారాలు ఎంత సున్నితంగా ఉంటాయో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com